
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 2 | ది. 23-2-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని జగన్ నిర్ణయం



**అమరావతి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించినట్టు సమాచారం. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం గవర్నర్ ప్రసంగానికి హాజరు కానున్నారు. మంగళవారం నుంచి శాసనసభకు హాజరుపై జగన్ ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. శాసనసభకు, బడ్జెట్ సమావేశాలకు రావడంపై పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది.

# ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి : సీఎం రేవంత్ రెడ్డి

- ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం.
- బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చ
- దాదాపు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు కులగణనలో పాల్గొన్నాయన్న సీఎం





**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కులగణన విషయంలో భవిష్యత్?లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్? విసిరారు. మోదీకి కులగణన ఇష్టం లేదు కాబట్టే రాష్ట్రంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వద్దని అంటున్నారని సీఎం ధ్వజమెత్తారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల నుంచి పలు సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం సమగ్రమైన కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవశ్యకత ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుందని సీఎం జోస్యం చెప్పారు. కులగణనను కాపాడుకోకపోతే బీసీలే నష్టపోతారని రేవంత్ రెడ్డి వివరించారు. కులగణనను ఇంత పకడ్బందీగా నిర్వహించిన రాష్ట్రం మరొకటి ఉండదని వివరించారు.

**రెండో విడత పూర్తికాగానే నివేదికకు చట్టబద్ధత :** కులగణన నివేదిక ఆధారంగా బీసీల కోసం చేపట్టాల్సిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బీసీల జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెండో విడత పూర్తికాగానే నివేదికకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి వివరించారు. భవిష్యత్‌లో ఎవరూ కోర్టుకు వెళ్లకుండా చూసేందుకే రెండో అవకాశం ఇచ్చామన్నారు. కులగణన సర్వేలో ఎక్కడ తప్పులు జరిగాయో నిరూపించాలని రేవంత్ సవాల్? విసిరారు. అసెంబ్లీలో పెట్టి చట్టబద్ధత కల్పించడంతో తన బాధ్యత నెరవేరుతుందని సీఎం వివరించారు. జనాభా దామాషా ప్రకారం ఏం కోరుకుంటున్నారో బీసీలే చెప్పాలని కోరారు.

**"కులగణనను న్యాయపరంగా, చట్టపరంగా చేశాం..** కులగణనలో మూడు రోజులు ఇండ్ల వివరాలు సేకరించాం. మొత్తం 8పేజీలో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. దాదాపు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు కులగణనలో పాల్గొన్నాయి. 96.9 శాతం జరిగింది 3.1 శాతం కులగణన సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంతమంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదనీ రేవంత్ రెడ్డి అన్నారు.

**అందుకే బీజేపీ, బీఆర్ఎస్‌లు భయపడుతున్నాయి :** కేసీఆర్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నాయని వివరించారు. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని దుయ్యబట్టారు. బీసీల లెక్క తేలితే మాకేంటి అని ఆ వర్గం అడుగుతారని బీజేపీ, బీఆర్ఎస్ భయపడుతోందని తెలిపారు. చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని రేవంత్ పేర్కొన్నారు.

# రాష్ట్ర చరిత్రలోనే విద్యుత్తు అత్యధిక డిమాండ్

- అనూహ్యంగా పెరుగుతున్న రోజువారీ విద్యుత్ డిమాండ్
- ఈ నెలలో నాలుగోసారి 'అత్యధికం' నమోదు
- 16,293 మెగావాట్ల నమోదు
- 65 రోజుల్లో 5,405 మిలియన్ యూనిట్ల కొనుగోలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర చరిత్రలోనే రోజువారీ అత్యధిక విద్యుత్తు డిమాండ్ శుక్రవారం 16,293 మెగావాట్లు నమోదైంది. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఈ నెలలో ఇది నాలుగోసారి. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఈ నెల 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. తిరిగి ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదు కాగా తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైంది. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే పరిస్థితి ఇలా ఉండటంతో డిస్కంలు అప్రమత్తమయ్యాయి. రాష్ట్రంలో విద్యుత్తు రోజువారీ డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. శుక్రవారం మరోసారి అత్యధిక డిమాండ్ నమోదైంది. కాగా నిరంతర విద్యుత్తు సరఫరాకు గాను రోజూ డిస్కంలు 'భారత ఇంధన ఎక్స్ఛేంజి (ఐఈఎక్స్)'లో పెద్దఎత్తున కరెంటు కొనుగోలు చేస్తున్నాయి. గత డిసెంబరు 1 నుంచి ఈ నెల 3 వరకూ 65 రోజుల్లో 5,405.23 మిలియన్ యూనిట్ల(మి.యూ.) కరెంటును కొనుగోలు చేశాయి. ఒక్కో రోజు ఒక్కో సమయంలో అధిక డిమాండ్ కారణంగా ఒక యూనిట్‌కు రూ.10 వరకూ చెల్లించి కొంటేనే నిరంతర సరఫరా సాధ్యపడుతోంది. గత డిసెంబరులో రాష్ట్రంలో మొత్తం 7,292.69 మి.యూ. కరెంటు సరఫరా కాగా ఇందులో 37.39% (2,726.40 మి.యూ.) ఎక్స్ఛేంజీలో డిస్కంలు కొన్నాయి. గత నెల(జనవరి)లో 30.78% కొనుగోలు చేశాయి. తెలంగాణ డిస్కంలు రోజుకు సగటున డిసెంబరులో 91.51 మి.యూ., జనవరిలో 83.59 మి.యూ. కొన్నాయి. కాగా ఈ నెలలో వెయ్యి, వచ్చే నెలలో 1,046 మి.యూ. మేర కొనాల్సి ఉంటుందని డిస్కంలు తాజాగా ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నాయి. రాష్ట్రంలో కరెంటు సరఫరాకు డిస్కంలు దీర్ఘకాలిక విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను చేసుకున్నాయి. ఈ ధరలు అధికంగా ఉండటంతో ఎక్స్ఛేంజీలో రోజులో ఒక్కో సమయంలో అంతకన్నా తక్కువ రేట్లకు లభిస్తున్నందున తాత్కాలిక పద్ధతిలో కొంటున్నట్లు డిస్కంలు తెలిపాయి. అయితే ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 10, సాయంత్రం 6 నుంచి 10 గంటల మధ్య భారీగా డిమాండ్ పెరుగుతున్నందున ఆ సమయంలో కొరతతో ఎక్స్ఛేంజీలో అధిక రేట్లకు కూడా కొనాల్సి వస్తోంది. కరెంటును ఎక్స్ఛేంజీలో ప్రతీ పావుగంట స్లాట్‌కు ఒక్కోరేటుకు విక్రయిస్తారు. డిమాండ్ అధికంగా ఉండే సమయంలో యూనిట్ ధర గరిష్ఠంగా రూ.10కి చేరుతోంది. లేని సమయంలో రూ.2 నుంచి 3కే లభిస్తుంది. డిమాండ్ ఉన్న సమయంలో అధిక ధరలకు కొంటున్నా, తక్కువ రేట్లకు లభించే సమయంలోనూ కొంత కొంటూ మొత్తం కొనుగోలు సగటు రేటును తగ్గించడం ద్వారా ఆర్థికభారం పెద్దగా పడకుండా చూస్తున్నట్లు డిస్కంలు చెబుతున్నాయి.

# ఒక్క రోజే "జనసేన" ప్లీనరీ



**కాకినాడ,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** జాతీయ పార్టీ అయినా ప్రాంతీయ పార్టీ అయినా ప్లీనరీ అంటే ఆ పార్టీ కార్యకర్తలకు అభిమాన శ్రేణులకి పండగనే చెప్పాలి. సాధారణంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లీనరీలు ఏర్పాటు చేస్తుంటారు పార్టీల అధినేతలు. పార్టీ శ్రేణులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడానికి ప్లీనరీలను ఏర్పాటు చేస్తాయి రాజకీయ పార్టీలు. పవన్ కళ్యాణ్ లాంటి విపరీతమైన జనాకర్షణ ఉన్న నాయకుడు తన పార్టీకి ప్లీనరీ ఏర్పాటు చేస్తే ఆయన అభిమానులకు కార్యకర్తలకు ఎంతటి ఉత్సాహం ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇప్పుడు జనసేన నేతలు, ఆయన అభిమానులు దాని కోసమే ఎదురు చూస్తున్నారు. పార్టీ స్థాపించిన పదేళ్లకు అధికారంలోకి వచ్చాం. ప్లీనరీ ధూం..ధాం..గా చేస్తారని రెండు రాష్ట్రాల్లోని జన సైనికులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉన్నారు. ఇదిగో.. అదిగో.. అంటూ చాలా కాలం నుంచి వారిని ఊరిస్తూ వచ్చిన పార్టీ చివరకు విషయాన్ని చాలా కూల్‌గా చెప్పేసింది. ఈసారి పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయబోతున్నారని పేర్కొంది. అయితే అందులో కూడా భారీ ట్విస్ట్ ఇచ్చింది జనసేన అధినాయకత్వం. కొద్ది కాలంగా ప్రచారాంలో ఉన్నట్టు మూడు రోజులు కాకుండా కేవలం ఒక్కరోజుకే ప్లీనరీని పరిమితం చేసింది. నిన్న మొన్నటి వరకు పిఠాపురంలో ఈ ప్లీనరీ మూడు రోజులు పాటు జరుగుతుంది జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై జనసేన హైకమాండ్ నీళ్లు చల్లి ఒక్క రోజుకే పరిమితం కావడంతో జన సైనికుల్లో నిరాశ కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న పార్టీ ప్లీనరీ అందులోనూ అధినాయకుడు పవన్ కళ్యాణ్ రికార్డు మెజారిటీతో గెలిచిన పిఠాపురంలో తొలి ప్లీనరీ. జన సైనికులు ఆనందంతో ఉప్పొంగిపోవడానికి ఈ ప్రకటన చాలు. మొదట్లో దానికి అనుగుణంగానే మూడు రోజులపాటు అంటే మార్చి 12 నుంచి 14 వరకు ప్లీనరీ జరుగుతుందని భావించారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ ప్రతినిధులతో సమావేశం, శ్రేణులకు దిశా నిర్దేశం జరిగిపోయింది. జన సైనికులను ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ అందులో పవన్ ప్రసంగం ఇలా పక్కా ప్లాన్‌తో మూడు రోజుల పాటు ప్లీనరీ సంబరం జరుగుతుందని అంతా భావించారు. ఈవిషయాన్ని జనసేన ముఖ్య నేతలు నాదెండ్ల మనోహర్ సహా ఇతర కీలక నేతలు జనవరి లోనే ప్రకటించారు. కాని సడన్‌గా ప్లీనరీ ఒక్కరోజే జరుగుతుందని జనసేన నుంచి ప్రకటన వెలువడింది. పార్టీ ఆవిర్భవించిన మార్చి 14 బహిరంగ సభ ఉంటుందని ప్రస్తుతానికి స్పష్టత వచ్చింది. పార్టీ ప్రతినిధుల సమావేశం అదే రోజు ఉదయం పూట జరుగుతుందా..? లేక అది రద్దు అవుతుందా..? అని దానిపై ప్రస్తుతానికి స్పష్టత రాలేదు. ఇటీవల పవన్ కళ్యాణ్ అస్వస్థతకు లోనైనట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్‌కి ఆయన అటెండ్ కాలేదు. అలాగే "జనంలోకి జనసేన" కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన లేదు. ప్రస్తుతానికి ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారు. ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం లేదని సమాచారం. ఒకవేళ ఇదే కారణమా లేక మరేదైనా ఆలోచనో తెలియదు. కానీ మూడు రోజులు జరుగుతుందని చెప్పిన ప్లీనరీ ఒక్క రోజుకే పరిమితం కావడం మాత్రం తమ అధినాయకుడు మూడు రోజులు పాటు తమతోనే ఉంటాడు అని భావించిన జన సైనికులకు కాస్త నిరాశ కలిగించే అంశమే.

# ఆగండి.. తొందరెందుకు?

## నేతలకు భోజనం పెట్టి పంపేస్తున్న లోకేష్..!



**మంగళగిరి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమికి కొరుకుడు పడట్లేదా? ఆయనపై కేసులు పెట్టాలని.. జైలుకు పంపించాలని కొందరు చిత్తూరు జిల్లా నాయకులు పట్టుబడుతున్నారు. మీరు ఊ.. అంటే మేం ఫిర్యాదులు చేస్తాం! అంటూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఓ నాయకుడు ఇటీవల నారా లోకేష్‌ను కలుసుకుని మరీ చెప్పారు. కానీ, ఆగండి.. ఇప్పుడే తొందరొద్దు! అని చిన్నబాబు ఆయనకు సూచించి.. భోజనం పెట్టి మరీ పంపేశారు. ఈయన ఒక్కరే కాదు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మరో ఇద్దరు కూడా వచ్చారు. వారిని కూడా నారా లోకేష్ ఇటీవల కాలంలో ఇలానే చేశారు. ఇక, ప్రభుత్వం తరఫున చూసుకుంటే.. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు దహనం చేసిన కేసులో అడుగు కూడా ముందుకు పడడం లేదు. ఈ కేసులో పెద్దిరెడ్డిపై ఎలాగైనా చర్యలు తీసుకోవాలన్నది కూటమి సర్కారు ఆలోచనగా ఉంది. కానీ, అది పారడం లేదు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ఎలాంటి ఆధారం లభించలేదని.. స్థానికంగా అధికారులు చెబుతున్నారు. మరోవైపు.. ఇదే భవనాన్ని రెనో వేషన్ చేసిన అధికారులు ఇటీవల ప్రారంభించారు. సో.. దాదాపు మదన పల్లె కేసులో పెద్దిరెడ్డి పాత్ర కానీ, ఆయన అనుచరుల పాత్రకానీ.. ఏమీ తేలలేదని తెలిసింది. ఇక, పెద్దిరెడ్డి అటవీ భూములు ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని.. రైతులు బెదిరించి.. పొలాలు గుంజుకున్నారన్న వార్తలు కూడా ఓ ప్రధాన మీడియాలో వచ్చాయి. వీటి పైనా సర్కారు విచారణకు ఆదేశించింది. కానీ... ఇప్పటి వరకు రెండు వారాలు గడిచిపోయినా.. ఒక్క ఆధారం లభించలేదు. మ రోవైపు.. తమపై నమోదైన కేసులు కొట్టివేయాలని కోరుతూ.. పెద్దిరెడ్డి ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. ఇంకోవైపు పార్లమెంటులో సదరు మీడియాపై పెద్దిరెడ్డి కుమారుడు ఎంపీ మిథున్‌రెడ్డి ప్రశ్నలు సంధిస్తూ.. ఇరుకున పడేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక రకంగా.. చెప్పాలంటే.. పెద్దిరెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేస్తే.. ఆయన కుమారుడు.. టీడీపీకి అనుకూలంగా ఉన్న మీడియాను టార్గెట్ చేసుకుంటున్నారు. దీంతో ఓ పట్టాన ఈ కేసులు తేలడం లేదు. మరోవైపు పెద్దిరెడ్డిపై ఫిర్యాదులు చేసేందుకు కొందరు నాయకులు ముందుకు వస్తున్నా నారా లోకేష్ భోజనం పంపేస్తున్నారు తప్ప.. కేసుల విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. సో.. మొత్తానికి పెద్దిరెడ్డి విషయంపై ప్రభుత్వం ఆచి తూచి వ్యవహరిస్తోందన్న సంకేతాలు అయితే వున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది

- రాష్ట్రం నగర రాజ్యముగా అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి
- ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.



**హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం

పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా

### టెండరు - కం -బహిరంగ వేలము ప్రకటన

Computer No.16763/2024 Dt.22-02-2025

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు హక్కు భుక్తములోని వివిధ సర్వే నెంబర్లలలో గల భూములకు కౌలు నిమిత్తం 2025-2026 సంవత్సరం అనగా ఒక సంవత్సర కాలపరిమితికి మరియు జైంట్ వీల్ నిర్వహణ చేసుకొనుటకు ది.07-03-2025న ఉ.గం.11.00లకు దేవాలయ బేడా మండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

| వ. నెం. | సర్వే నెం. | గ్రామము | విస్తీర్ణము య. సెంట్లు | మెరక/ పల్లం | ధరావత్తు సొమ్ము |
|---|---|---|---|---|---|
| 1) | 50,51 | పెనుగంచిప్రోలు | 6.00 | మెరక | 50.000/- |
| 2) | 50,51 | పెనుగంచిప్రోలు | 6.00 | మెరక | 50.000/- |
| 3) | 50,51 | పెనుగంచిప్రోలు | 6.00 | మెరక | 50.000/- |
| 4) | 50 | పెనుగంచిప్రోలు | 12.39 | మెరక | 50.000/- |
| 5) | 646 | సుబ్బాయిగూడెం | 10.88 | మెరక | 50.000/- |
| 6) | శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ళు సందర్భముగా ది.14-03-2025 నుండి ది.25-03-2025 వరకు అనగా 12 రోజులు దేవస్థానము వారు సూచించిన ప్రదేశములో కొలంబస్, బ్రేక్/డిస్కో డాన్సు, కొలంబో, డ్రాగన్ ట్రైన్, భావి మరియు ఇతర చిన్న పిల్లల ఐటములు ఏర్పాటు చేసుకొనుటకు జైంట్ వీల్ నిర్వహణ చేసుకొనుట **గమనిక :** హెచ్చు పాటదారుడు సదరు ఎగ్జిబిషన్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు అనగా R&B వారి ఫిట్ నెస్ సర్టిఫికేట్, MRO వారి సర్టిఫికెట్, పోలీస్ వారి అనుమతి, ఫైర్ డిపార్టుమెంటు వారి అనుమతి, గ్రామ పంచాయితీ వారి సర్టిఫికేట్ వగైరాలు పొంది దేవస్థానము వారికి అప్పగించిన తదుపరి మాత్రమే నిర్వహణకు అనుమతి | | | ది.14-03-2025 నుండి ది.25-03-2025 వరకు (12 రోజులు) | 3,00,000/- (హెచ్చు పాట మొత్తం పై GST అదనము |
| 7) | శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ళు సందర్భముగా ది.14-03-2025 నుండి ది.18-03-2025 వరకు దేవస్థానము సత్రములలో మెస్ నందు భోనములు దేవస్థానము వారు సమకూర్చిన రన వర్గములను ఉపయోగించి వారు సూచించిన ప్రకారం వండి, వడ్డించి క్లీనింగ్ చేయుటకు సీల్డ్ కొటేషన్స్ కోరుట. | | | | |
| 8) | శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ళ సందర్భముగా ది.14-03-2025 నుండి ది.18-03-2025 వరకు పోలీస్ శాఖ వారికి ప్రత్యేకముగా పోలీస్‌స్టేషన్ ప్రాంగణము నందు వంటలు వండి, వడ్డించి క్లీనింగ్ చేయుటకు సీల్డ్ కొటేషన్స్ కోరుట. | | | | |

**షరతులు:**

1. పైన తెల్పిన బహిరంగ వేలం పాటలు G.O.MS.No. 425& G.O.M.S.No. 426 నందలి నిభందనల ప్రకారం మరియు దేవాదాయ ధర్మాదాయ చట్టం అనుసరించి 30/87 లోని అందు నిభందనలను అనుసరించి శ్రీయుత కమీషనర్, దేవాదాయ, ధర్మదాయశాఖ, గొల్లపూడి, విజయవాడ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును.
2. బహిరంగ వేలములో పాల్గొను వారు తమకు తమకు సంబంధించిన ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/చిరునామా దృవీకరణ పత్రము తప్పని సరిగా ఒరిజినల్ మరియు జిరాక్సు కాపీలతో పాటకు హాజరు కావలను.
3. పాటదారులు ధరావత్తు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు వారు పేరున డి.డి రూపములో మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు. హెచ్చుపాట దారు పాట ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తం ముందస్తుగా బ్యాంకు ద్వారా చెల్లించవలెను..
4. వ.నెం.6 కు సంబంధించి టెండర్ షెడ్యూల్ జారీ తేది.22.02.2025 నుండి ది.06.03.2025 వరకు, టెండర్ దాఖలు తేది.07.03.2025 ఉదయం గం.11.00 వరకు. బహిరంగ వేలము ముగిసిన తదుపరి హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్సు తెరువబడును. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో
బిహెచ్.వి.యస్.యన్.కిషోర్ కుమార్
డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

# ఔటర్ చుట్టూ హౌసింగ్ కాలనీలు

● హైదరాబాద్ నగరంలోని భూములమ్మి నిర్మించేందుకు హౌసింగ్ బోర్డు కసరత్తు ● అందుబాటు ధరల ఇళ్ల కోసం పాలసీ ● దీనిపై కన్సల్టెన్సీ ఏర్పాటు కోసం టెండర్లు పిలిచిన బోర్డు ● విస్తృత స్థాయిలో అపార్ట్‌మెంట్లు నిర్మించే అవకాశం

**హైదరాబాద్: ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో మధ్య తరగతి ప్రజల కోసం అందుబాటు ధరల్లో ఉండే గృహాలను నిర్మించేందుకు గృహనిర్మాణ మండలి (హౌసింగ్ బోర్డు) సిద్ధమైంది. ఒకప్పుడు ఆసియాలోనే అతిపెద్ద కాలనీగా కేపీహెచ్‌బీ వంటి భారీ హౌసింగ్ కాలనీలను రూపొందించిన బోర్డు.. ఇప్పుడు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) చుట్టూ కాలనీలు నిర్మించేందుకు చర్యలు చేపడుతోంది. ఉమ్మడి ఏపీ సమయంలో 2013లో హైదరాబాద్ శివార్లలోని రావిర్యాలలో విల్లాల నిర్మాణమే హౌసింగ్ బోర్డు చివరి ప్రాజెక్టు కావడం గమనార్హం. తెలంగాణ ఏర్పాటయ్యాక ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదు. సుమారు పుష్కరకాలం తర్వాత మళ్లీ ఇప్పుడు గృహ నిర్మాణాలకు శ్రీకారం చుడుతోంది. హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించేందుకు పాలసీని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ పాలసీ ఎలా ఉండాలి, తక్కువ ధరలో ఇళ్లు అందుబాటులో ఉంచేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, ఇళ్ల నమూనాలు, ఖర్చును తగ్గిస్తూ మన్నికను పెంచేందుకు వినియోగించే ఆధునిక పరిజ్ఞానం తదితర అంశాలపై సూచనల కోసం కన్సల్టెన్సీని నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు హౌసింగ్ బోర్డు బుధవారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 28న టెక్నికల్ బిడ్లు, మార్చి 3న ఫైనాన్షియల్ బిడ్లను తెరవనుంది.

**సిటీలో భూములు అమ్మి......** హైదరాబాద్ నగరంలోపల కాలనీలను నిర్మించాలంటే భారీ వ్యయం అవుతుంది. ఇళ్ల ధరలు ఎక్కువగా ఉంటాయి. దీనితో అందుబాటులో ఇళ్ల ధరలు ఉండేలా.. ఔటర్ రింగురోడ్డు చుట్టూ కాలనీలు నిర్మించాలని, అవి శాటిలైట్ టౌన్‌షిప్‌ల తరహాలో ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ బోర్డుకు చాలా ప్రాంతాల్లో వందల ఎకరాల స్థలాలు ఉన్నాయి. కానీ వాటిలో దాదాపు 1,200 ఎకరాలు వివాదాల్లో ఉన్నాయి. మరోవైపు నగరంలోని పలు ప్రాంతాల్లో చిన్న చిన్న స్థలాలు కూడా బోర్డు ఆధీనంలో ఉన్నాయి. ఇందులో ఖరీదైన ప్రాంతాల్లోని భూములను వేలం వేసి, ఆ నిధులతో శివార్లలో భూములు సేకరించాలని బోర్డు భావిస్తున్నట్టు తెలిసింది.

**ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి....** ఉమ్మడి రాష్ట్రంలో హౌసింగ్ బోర్డు అమలు చేసిన విధానాలు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. పలు రాష్ట్రాలు వీటిని అనుసరించాయి కూడా. అయితే అనంతర కాలంలో రాష్ట్రంలో హౌసింగ్ బోర్డు నామమాత్రంగా మారగా.. ఇతర రాష్ట్రాల్లో పురోగతి సాధించాయి. ఈ క్రమంలో కన్సల్టెన్సీ ఆయా రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసి, అనుసరించదగిన అంశాలను సూచించనుంది. ప్రస్తుతం హౌసింగ్ బోర్డు వద్ద నిధులు లేవు. అయితే వందల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉన్నందున.. వాటిని తనఖా పెట్టి హడ్కో వంటి సంస్థల నుంచి రుణం తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. ఆ నిధులతో కాలనీల నిర్మాణం చేపట్టనుంది.

**అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి చాన్స్.** గతంలో హౌసింగ్ బోర్డు రూపొందించిన కాలనీల్లో 80శాతం వ్యక్తిగత ఇళ్లే. అప్పట్లో వాటికే డిమాండ్ ఉండటంతో అవే నిర్మించింది. ఎల్‌ఐజీ కేటగిరీలో మాత్రం



అల్పాదాయ వర్గాల కోసం క్వార్టర్ల రూపంలో ఇళ్లను నిర్మించింది. ఇప్పుడు భూముల ధరలు అధికంగా ఉన్నందున వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కాకుండా.. విస్తృత స్థాయిలో అపార్ట్‌మెంట్లనే నిర్మించే అవకాశం ఉంది.

**వైఎస్ రాజశేఖరరెడ్డిదే ఆలోచనే.....** ఔటర్ రింగు రోడ్డును నిర్మించిన తర్వాత దాని చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్స్ నిర్మించాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ నగరంపై జనాభా ఒత్తిడి తగ్గుతుందని భావించి, టౌన్‌షిప్‌లకు ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ ఆయన అకాల మరణంతో అమల్లోకి రాలేదు, తర్వాతి ప్రభుత్వాలేవీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అదే తరహాలో ఆలోచనతో కసరత్తు ప్రారంభించింది.

# వార్తా ప్రభ హైదరాబాద్

## శ్రీ చైతన్య పాఠశాల లో పేరెంట్స్ కి క్రీడా పోటీలు









**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, స్థానిక భజన మందిర్ రోడ్ నందుగల శ్రీ చైతన్య పాఠశాల వారి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు క్రీడా పోటీలు స్థానిక ప్రగతి మైదానంలో నిర్వహించారు తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా క్రీడలలో పాల్గొని ఆనందించారు. కొందరు పేరెంట్స్ పాటలు పాడి అలరించారు తల్లిదండ్రులు తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని ఆనందించారు. పోటీలలో గెలుపొందిన తల్లితండ్రులకు, పిల్లలకి బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. యస్. న్ మూర్తి , ఏ.జీ.ఎం శ్రీ జయప్రకాష్, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ శ్రీమతి జయశ్రీ, ఇంచార్జి శ్రీమతి రేణుక ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ కౌన్సిల్ మెంబర్ గా బొంతు శ్రీదేవి యాదవ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం!!

● పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి
● సమాజ పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి ● ప్రజలతో మమేకవుతూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలి
● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం అని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సీపీ పలు సూచనలను చేశారు. పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి అని సూచించారు. సమాజ పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలతో మమేకవుతూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, హెూంగార్డ్స్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా దర్బార్ నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, ఏఆర్ ఏసిపి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిలబెట్టే అభ్యర్థులను ఎమ్మెల్సీగా గెలిపించండి!!

● సమాజం కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని పెద్దల సభకి పంపండి ● గ్రాడ్యుయేట్, టీచర్స్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను బలపరచండి ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** నిలబెట్టే అభ్యర్థుల ను ఎమ్మెల్సీగా గెలిపించండి అని ఓటర్లను కోరారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శనివారం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గ్రాడ్యుయేట్, టీచర్స్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ఓటర్ల మద్దతుని కోరారు. సమాజం కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని పెద్దల సభకి పంపండి అని విజ్ఞప్తి చేశారు. చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

## నూతన ఒరవడికి నాంది బెడెన్ పావెల్!!

● నిస్వార్థ సేవలో స్ఫూర్తి ప్రధాత
● పర్సనల్ డిజిఎం కిరణ్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**నూతన ఒరవడికి నాంది బెడెన్ పావెల్ అని కొనియాడారు సింగరేణి రామగుండం రీజియన్ వన్ పర్సనల్ డిజిఎం కిరణ్ బాబు. ఈ మేరకు శనివారం సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో బెడెన్ పావెల్ పార్కులో ఆయన 168వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అధికారి కిరణ్ బాబు మాట్లాడుతూ..... స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ నిస్వార్థ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాత అని ప్రశంసించారు. అనంతరం 200 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో శాంతి ప్రగతి యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, స్వామి, పోశం, రంగు శ్రీను, గట్టు మల్లు, బుచ్చయ్య, దేవేందర్, కుమార్, రాజయ్య, సాంబయ్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభమేళలో పుణ్య స్నానం చేసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**కూకట్ పల్లి,ఫిబ్రవరి 22(వార్తాప్రభ):**ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో త్రివేణి సంగమంలో శనివారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానం చేశారు. పుణ్య స్నానం చేస్తూ మహాశివునికి సూర్య భగవానునికి నమస్కారం చేసి దేశం,తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో,సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.



## విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేస్తూ పరీక్షా సామాగ్రిని అందజేసిన మాజీ సర్పంచి కట్రా మోహన్ రావు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** జూలూరుపాడు మండలం, పాపుకొల్లు రోడ్డు నందుగల సాయి ఎక్సెలెంట్ స్కూల్ గురుకులం 4 వ తరగతి చదువుతూ 5వ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన మాజీ సర్పంచి కట్రా మోహన్ రావు అనంతరం విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన కోచింగ్ ఇస్తూ గురుకుల, నవోదయ సీట్లు అత్యధికంగా సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ సాయి ఎక్సలెంట్ స్కూల్ ని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఈ సమాజం అభివృద్ధి చెందాలంటే కేవలం విద్యతోనే జరుగునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవోదయ సైనిక మరియు ఏకవలవ్య మోడల్ స్కూల్ కు గురుకులాలకు వందల సీట్లు సాధించడమే ధ్యేయంగా పిల్లలకు బంగారు భవిష్యత్తుని అందించడమే తన లక్ష్యంగా మార్చుకుంటూ వాళ్లకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అనుక్షణం ప్రయాస పడుతూ వాళ్లకు బంగారు



భవిష్యత్తును అందించడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారావుపేట గ్రామ పెద్దలు వెంకటనారాయణ రావు గ ఉపాధ్యాయులు భద్రం నబీనా, ప్రశాంతి, నవ్య గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు శంకుస్థాపనలు

## ఎమ్మెల్యే గాంధీకి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి ప్రజల ఘన సత్కారం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 83.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా గుల్మోహర్ పార్క్ కాలనీ లో రూ.14.80 లక్షలతో సీసీ రోడ్లు,నేతాజీ నగర్ కాలనీ లో రూ.20.00 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి లో గల సిపిఆర్ బెల్లా విస్టా నుండి నల్లగండ్ల మెయిన్ రోడ్డు వరకు రూ.49.00 లక్షలతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభమేళా లో నడి కూడా రఘునాథ్ యాదవ్ బృందం

● పుకార్లు నమ్మకండి... ఏర్పాట్లు సంతోషంగా ఉన్నాయి ● ప్రభుత్వ పనితీరు అద్భుతం... పోలీసుల సహకారం ఎంతో బాగుంది ● అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్

**షాద్ నగర్ , ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి మహా కుంభమేళా ప్రారంభం అయ్యి ఫిబ్రవరి 26వ తేదీ వరకు జరుగుతున్న మహా కుంభమేళాకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు నడి కూడా రఘునాథ్ యాదవ్ అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దావాజీ శ్రీనివాస్ యాదవ్, యాదవ సంగం యువత ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా పులిమామిడి గంగాధర్ గౌడ్, దామోదర్ రెడ్డి, ఒళ్ళు మనోహర్ రెడ్డి కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు కుంభమేళాకు తరలి వెళ్లారు. గురువారం రోజున చేరుకున్నాము కొంతమంది అనుకున్నట్టుగా ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసింది. ఇక్కడ అన్ని విధాల భక్తులకు కావలసిన విధంగా ఏర్పాట్లు ఉన్నాయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించి భక్తులకు సమస్యలు లేకుండా పంపించుచున్నారు. కొంతమంది 50 కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ అయింది అని ఏవైతే ఉదంతాలు బయటకొచ్చాయో అవి అన్ని పుకార్లే. ఈరోజు సంఘమంలో సంతోషంగా గంగా స్నానం ఆచరించినాము. ఎక్కడ ఇటువంటి ఇబ్బందులు కలగలేదు కనుక దయచేసి ప్రజలు ఎవరు కూడా ఇటువంటి ఉదాంతాలు నమ్మకూడదు సంతోషంగా ఏ ఇబ్బందులు లేకుండా గంగా స్నానం ఆచరించవచ్చు ఉత్తరప్రదేశ్





రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ మొత్తం 45 రోజుల పాటు జరుగుతున్న కుంభమేళా చివరి దశకు చేరుకుంది. అయితే ఇప్పుడు జరగనున్న కుంభమేళా మహా కుంభమేళా అని.. ఇది 144 ఏళ్లకు ఒకసారి వస్తుందని వారు చెబుతున్నారు. అయితే 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళాను మాత్రం కేవలం ప్రయాగ్‌రాజ్‌లోనే నిర్వహిస్తారని రఘునాథ్ యాదవ్ తెలిపారు.



## శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం తిల్లాన ఆర్ట్స్ అకాడమీ నాట్య గురువులు మాధవి మారెళ్లపూడి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణపతి కౌతం, జతిస్వరం,ఇందరికి భయము ఇచ్చు చేయి,మల్లారి, తిల్లాన,మొదలైన అంశాలను కళాకారులూ ఆరాధ్య,స్వర, వీరింద,దియా,శ్రీనిక,లోషిత, వేదశి,ఇషితా,సన్నిధి,సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఎడిటోరియల్

## ఏపీకి టెస్లా.. ప్రపంచ కుభేరుడికి ఆఫర్లే.. ఆఫర్లు..

ప్రపంచ కుభేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ఈవీ కార్ల కంపెనీ టెస్లా కోసం దేశంలో పలు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబైల్లో కొన్ని స్థలాలు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ స్థలాలు అవుట్ లెట్ల కోసమేనంటూ టెస్లా ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతున్న సంస్థ ఇప్పటికే నియామకాల ప్రక్రియ మొదలు పెట్టింది. దీంతో టెస్లా కంపెనీ ప్లాంట్ ను దక్కించుకునేందుకు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర చురుగ్గా పావులు కదుపుతుండగా, టెస్లాను ఏపీకి రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ద్వారా ఓ సారి టెస్లా ప్రతినిధులతో చర్చించిన ఏపీ ప్రభుత్వం.. ఈవీ కార్ల కంపెనీ స్థాపనకు ఏపీ అనుకూలంగా ఉంటుందని తాజాగా మరో లేఖ రాసింది. అంతేకాకుండా ఆ సంస్థను ఏపీకి రప్పించేందుకు భారీ ఆఫర్లు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమెరికాకు చెందిన దిగ్గజ ఎటక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా. ప్రస్తుతం అమెరికా నుంచే ఈ కార్లు దిగుమతు అవుతున్నాయి. అయితే దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉండటం వల్ల టెస్లా కార్ల ధర ఎక్కువగా ఉంటోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం భారత్ లో అధిక దిగుమతి సుంకాలు వల్ల తమ ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నామని ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇక కార్ల మార్కెట్ కు దేశంలో ఎక్కువ అవకాశాలు ఉండటంతో స్థానికంగా పరిశ్రమ స్థాపించి ఉత్పత్తి చేస్తే భారత మార్కెట్లో పుంజుకోవచ్చని టెస్లా భావిస్తోంది. దీంతో దేశంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తోంది. అయితే టెస్లా పరిశ్రమ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నందున దేశంలో పలు రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. టెస్లాను తమ రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తే అన్ని వనరులు సమకూరుస్తామని మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలు ఒత్తిడి చేస్తున్నట్లు పారిశ్రామిక వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే ఈ రెండు రాష్ట్రాలను వెనక్కి నెట్టేస్తూ ఏపీ ఈ రేసులోకి దూసుకొచ్చిందని చెబుతున్నారు. టెస్లా యాజమాన్యాన్ని టెంప్ట్ చేసేలా ఏపీ ప్రభుత్వం పలు ఆఫర్లు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అమెరికా నుంచి దిగుమతుల కోసం టెస్లాకు ఏకంగా ఓ పోర్టు అప్పగిస్తామని ప్రతిపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. టెస్లా ప్లాంట్ ను రాష్ట్రానికి తెచ్చేందుకు గత ఏడాది నుంచే ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెబుతున్నారు. గత అక్టోబరులో అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ టెస్లా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారని గుర్తు చేస్తున్నారు. టెస్లాను ఏపీకి రప్పించేందుకు రాష్ట్ర ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఈడీబీ) అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతోంది. రాష్ట్రానికి పోర్ట్ కనెక్టివిటీ ఉండటంతో సముద్ర మార్గం ద్వారా టెస్లా దిగుమతులు, ఎగుమతులకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం సూచిస్తోందని చెబుతున్నారు. అంతేకాకుండా దేశంలో ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో గిరాకీ ఉంది. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న ఈవీ కార్లలో 60 శాతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనే ఉన్నాయని అంటున్నారు. దీంతో దక్షిణాదిలో టెస్లా ప్లాంట్ ప్రారంభిస్తే దేశంలో వేగంగా ఉనికిని చాటుకునే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం సలహా ఇస్తోంది. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్నివనరులు సమకూర్చుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రతిపాదిస్తోంది. ఏపీ ఆఫర్లతో ఇతర రాష్ట్రాలు వెనకడుగు వేస్తున్నాయని చెబుతున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి పెట్టుబడుల వేటకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. కొద్దిరోజుల్లో ఈ పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండోలో పరిష్కరిస్తోంది. ఈ నేపథ్యంలో టెస్లాను కూడా ఏపీలో పెట్టేలా ఒత్తిడి చేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో తనకు ఉన్న పలుకుబడిని ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకుంటున్నారు.

## అమ్మ కోరిక



చదువులు బాగా చదవాలి
ఉన్నతంగా ఎదగాలి
సంస్కారమే నేర్చుకుని
సమ సమాజంలో బ్రతకాలి
క్రమశిక్షణతో మెలగాలి
ఆదర్శంగా నిలవాలి
అందరి మనసులు గెలవాలి
అన్యోన్యంగా సాగాలి
దుస్తుల సాంగత్యమానాలి
సజ్జనుల పొత్తు కోరాలి
సుగుణాల సరాలను ధరించి
దుర్గుణాలే తరిమి కొట్టాలి
పెద్దలను గౌరవించాలి
శ్రద్ధగా పాఠాలు వినాలి
ఉద్ధరించే బాటలోనే
ముద్దుగా సాగి పోవాలి
గురుదేవుల పేరు నిలపాలి
అనిశము వారిని తలవాలి
కీడు చేసిన వారికి సైతం
మేలుతో కళ్ళు తెరిపించాలి
అప్పు నిప్పని ఎరుగాలి
ముప్పు తెచ్చునని తెలపాలి
దానికి బహు దూరముండాలి
ఉన్న దానితో తృప్తి చెందాలి

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

## అక్రమంగా గంజాయి తరలించు నింధితుడిని అరెస్ట్ చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా సిటీ టాస్క్ ఫోర్స్ మరియు లాఅండ్ ఆర్డర్ బృందాలు.

**నిందితుడి వద్ద నుండి సుమారు 4 లక్షల రూపాయల విలువైన 78 కేజీల గంజాయి స్వాదీనం.**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. హరీష్ గుప్తా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏ డి సి పి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ కమీషనరేట్ పరిదిలో సిటి టాస్క్ ఫోర్సు మరియు లాఅండ్ ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో సిటి టాస్క్ ఫోర్సు మరియు లా%ఁ% ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ఏరియాలో వాహన తనిఖీ చేస్తూ అనుమానిత అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను అదుపులోనికి తీసుకుని అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు అయిన మహారాష్ట్ర ఒసామాబాద్ ఏరియాకి చెందిన శేషా రావు మానే (39 సం.) ను విచారించి అతని వద్ద నుండి 78 కేజీల గంజాయిని, అశోక్ లైలాండ్ దోస్త్ వాహనంను స్వాదీనం చేసుకుని గుణదల పోలీసు స్టేషన్ నందు క్రైమ్.నెం 24/2025 ఎన్ డి పి ఎస్ యాక్ట్ గా కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.మహారాష్ట్రకు చెందిన శేషా రావు మానే అనే వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన సచిన్ కద్మ్ అనే కాంట్రాక్టర్ దగ్గర గత కొంతకాలంగా డ్రైవరు గా పనిచేస్తున్నట్లు, ఈ క్రమంలో తన యజమాని అయిన సచిన్ నువ్వు విశాఖపట్నం వెళ్ళి అక్కడ నుండి గంజాయిని కర్నాటక తీసుకువెళ్లి అందిస్తే నీకు ఎక్కువ డబ్బులు వస్తాయి అని చెప్పడంతో ఎక్కువ డబ్బులకు ఆశపడి వెంటనే సరే అనుకుని అక్కడ నుండి ట్రైన్ ద్వారా విశాఖపట్నం వెళ్ళి అక్కడ సచిన్ చెప్పిన వ్యక్తి అయిన అనకాపల్లి కి చెందిన శంకర రావు మరియు నర్సీపట్నం కు చెందిన రవి కుమార్ అనే వారితో మాట్లాడగా ఆయిల్ టాంక్ లలో గంజాయి ఎవ్వరికీ కనపడకుండా ఉండేవిధంగా లోపల ఒక అర లాగా తయారు చేసి దానిలో పెట్టి మిగిలిన సగ బాగంలో ఆయిల్ తో నింపిన టాంక్ లను కర్నాటకా తీసుకువెళ్లిన తరువాత అడ్రస్ చెపుతాము అక్కడ చెప్పిన అడ్రస్ లో డెలివరీ ఇవ్వాలి అని చెప్పగా సరేనని అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం తీసుకుని దానిలో ముందుగా ఏర్పాటు చేయబడిన నాలుగు ఆయిల్ టాంక్ లను ఒక ట్రక్ అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం లో ఎక్కించుకుని విశాఖపట్నంనుండి హైదరాబాదు వైపు నుండి కర్ణాటకా వెళ్లడానికి విజయవాడ మీదుగావెలుతున్న సమయంలో టాస్క్ ఫోర్స్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ఇన్నర్ రింగ్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి సుమారు 78 కె.జి.ల గంజాయి వాటిని తరలించడానికి ఉపయోగించిన అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను మరియు ఖాళీ ఆయిల్ టాంక్ లను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది. మిగిలిన వారు పరారీలో ఉన్నారు. వారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఎవ్వరూ గుర్తించలేని విధంగా ఆయిల్ టాంక్ లలో ప్రత్యేక అరాలను ఏర్పాటు చేసి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ కుమార్ ని, నాగ శ్రీనివాస్ ని, గుణదల ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ని వారి సిబ్బందిని అధికారులు అభినందించారు.ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్ధాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ మరియు మెయిల్ ఐ డి ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475 ఫోన్ చేయాలని తెలిపారు.

## శ్రీ భవాని హాస్పిటల్ వారి ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**వారం రోజుల వ్యవధిలో 470 మందికి ఉచిత వైద్య పరీక్షలు**




**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 22: (వార్తా ప్రభ ప్రతినిధి)** పేద, మధ్యతరగతి ప్రజల కోసం శ్రీ భవాని హాస్పిటల్లో ఈ నెల 15 తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోందని శ్రీ భవాని హాస్పిటల్ కి చెందిన వైద్య బృందం తెలియజేసింది. శనివారం సాయంత్రం భవానీపురంలోని శ్రీ భవాని హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో తాము చేస్తున్న పరీక్షల్లో పలువురు పేషెంట్లకు వివిధ రకాల వ్యాధులు ఉన్నట్లు కూడా గమనించడం జరిగిందన్నారు. దీనిపై వారికి సంబంధిత వైద్య నిపుణులు చేత వైద్య సలహాలు ఇప్పించడం జరిగిందని వారు చెప్పారు. శ్రీ భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం లో ప్రతి ఒక్కరికి 2000 రూపాయల విలువైన ఉచిత రక్త పరీక్షలు, ఎక్స్ రే తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. శ్రీ భవాని హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందజేస్తున్నామని, అన్ని అడ్వాన్సుడ్ సర్జరీలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. భవానిపురం ప్రాంతంలో కేత్ లాబ్, డయాలసిస్ సౌకర్యం కలిగిన ఏకైక హాస్పిటల్ తమదేనని చెప్పారు. ఇప్పటికే అందిస్తున్న వైద్య సేవలతో పాటుగా యూరాలజీ, పల్మనాలజీ, డయాబెటాలజీ కు సంబంధించిన ఫుల్ టైం వైద్య సేవలను కూడా ప్రారంభించినట్లు వివరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఉచిత ఓపిని డయాబెటిక్ పేషెంట్లకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్ ,చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ పి. దిలీప్ కుమార్, డాక్టర్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో ఉండాలి

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు శానిటరీ సెక్రటరీ తో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నగర ప్రజలకు పారిశుధ్యంలో మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. వ్యర్థాలు సేకరించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్థాల నిర్వహణ జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని సేకరించిన వ్యర్థాలను కూడా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రోన్ల సర్వేలెన్సుల ద్వారా నగరంలో ఉన్న వ్యర్థాలను గమనించడమే కాకుండా వాటిని సత్వరమే తొలగించేటట్టు శానిటరీ సిబ్బంది ఎంతమంది చర్యలు తీసుకున్నారు ఇంకా పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, దానికి గల కరణాలు ఏంటి వంటి వాటిపై విచారించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రతి సెక్రటరీ తన పరిధిలో గల ఉన్న షాపు యజమానులకు ఖచ్చితంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడమే కాకుండా మార్చ్ 1, 2025 నుండి వారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడిన అమ్మిన చట్టరీత్యమైన చర్యలు తీసుకోబడిందని తెలపాలని అన్నారు.ప్రజలు దోమకాటు వల్ల అనారోగ్య బారిన పడకుండా




నిరంతరం యాంటి లార్వే ఆపరేషన్లు జరుగుతుండాలని, నిత్యం ఫాగింగ్, ఎం ఎల్ ఆయిల్స్ స్ప్రే జరుగుతుండాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ప్రభు దాస్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, వెహికల్ డిపో ఇఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యేసు పాదం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపి నాయక్, శానిటరీ సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## భవానిపురం పరిధిలోని 42 43 డివిజన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి గెలుపు కోసం ప్రచారం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్న ప్రజల ఇంటింటి దగ్గరికి వెళ్లి విస్తృత ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ రామయ్య ప్రచారం చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అదేవిధంగా గతంలో కూటమి ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారని నారా చంద్రబాబునాయుడు పరి పాలన చాలా బాధ్యతగా ఉందని ప్రజల నుంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు .పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు విద్యావంతులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు శాసనమండలలో మనకు అవసరమని ప్రజలందరూ ఆయన గెలుస్తారని తెలియజేశారు.శాసనమండలిలో విద్యావంతులు సభలో ఉంటే సభ సక్రమార్గంలో నడుస్తుందని, గ్రాడ్యుయేట్ లకి ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని గతంలో మంత్రిగా చేసిన అనుభవం ఉపయోగపడుతుందని తెలిపారు..గ్రాడ్యుయేట్ ల యొక్క సమస్యలను శాసన మండలలో వివరణత్మకంగా సభకు తెలియజేయడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ రామయ్య తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి స్రవంతి, ఆలీ, పచ్చవ మల్లికార్జున బ్రహ్మారెడ్డి, కోనపురెడ్డి నాగభూషణం , పోతల శ్రీనివాస్, ఎలమంచిలి ఫణీంద్ర, జనసేన సీనియర్ నాయకులు లింగం శివప్రసాద్, బిజెపి నాయకులు అవ్వారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులతో మమేకమైన కమిటీ వైస్ ఛైర్మన్



**పుట్లూరు: ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** పుట్లూరు మండలంలోని కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ సూరి పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో మమేకమయ్యారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు దగ్గరపడుతుండడంతో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

## భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి కార్యక్రమం శనివారం తాడేపల్లి లోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది.పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు,ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ దేశ విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగంలో ఉన్నతమైన సంస్కరణలు తీసుకొస్తే,గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వములో మౌలానా స్ఫూర్తితో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు.నేటి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో విద్యారంగం నానాటికి తీసికట్టుగా మారుతూ ఆ మహనీయుడి స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని అన్నారు.తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డి తో మాత్రమే విద్య తో పాటు ఇతర రంగాలలో ఉన్నతమైన సంస్కరణలు సాధ్యమని ఈ సంధర్భంగా గౌస్ మొహిద్దీన్ ఉద్ఘాటించారు.

## మిరియం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఫిబ్రవరి 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతి పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు మిరియం సుబ్బరాయుడు శ్రీమతి వైదేహి దంపతుల కుమారుడు చిరంజీవి వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ వాస్తవ్యులు చెరుకూరి చెన్నకేశవులు శ్రీమతి లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరిత ల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, మిరియం వారి కుటుంబ సభ్యులు, చావ వారి కుటుంబ సభ్యులు, చెరుకూరి వారి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిర్యాదు అందిన కొన్ని గంటల్లో "టు" వీలర్ బైక్ గుర్తించిన పోలీసులు



**మచిలిపట్నం ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో కె ఆంజనేయులు కు సంబంధించిన యమహా AP39KM5676 బైకును దొంగిలించారని ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన చిలకలపూడి పోలీసులు. సిఐ నబీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి అపహరణకు గురైన బైకును 12 గంటల వ్యవధిలోనే గుర్తించారు. దొంగిలించబడిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు బాధితునికి అప్పగించారు. దీంతో ఎస్సై సుబ్రమణ్యం,HC1494 ను బాధితులు కృతజ్ఞతలు తెలిపారు

## యాజమాన్యం విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ



**చేజర్ల ఫిబ్రవరి 22 (వార్తాప్రభ)** మండలంలోని నెర్నూరు ఏటూరు గ్రామముల నందు జిల్లా వనరుల కేంద్రము నెల్లూరు వారు శైలజకుమారి ఆధ్యర్యంలో రైతులకు పోషకాహార ధాన్యాలు కోత అనంతర యాజమాన్యం విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమము నందు జిల్లా వనరుల కేంద్రము నెల్లూరు వ్యవసాయ అధికారి శైలజ కుమారి చిరుధాన్యాలలో ఉన్న పోషక విలువలను గురించి తెలియజేయడం జరిగినది. అదే విధంగా వ్యవసాయ పరిశోధనా స్థానం పొదలకూరు శాస్త్రవేత్త డా..ఎస్.కే హసీనా బాను విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడానికి ముడి ధాన్యాలను పిండి పదార్థాలుగా మార్చి మంచి ఖరీదైన పదార్థాలుగా అమ్ముకోవచ్చునని తెలియజేసినారు.స్థానిక వ్యవసాయ అధికారి వి.శశిధర్ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.

# సంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**





**సంగం, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఉదయం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయల రైతుల సొమ్మును స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా, 1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతు పక్షాన పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పిడిఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను అందిస్తామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పినవిధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో ఉండటం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతు సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు అందుబాటులో తీసుకొస్తామన్నారు. ప్రతి మండలానికి కూడా ఒక డ్రయర్ అందించేందుకు, ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ భూముల్లో సిమెంట్ కల్లాలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. 50% సబ్సిడీతో టార్పాలిన్ పట్టలను రైతులకు అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు జరిగేలా కౌలు రైతు చట్టంలో మార్పులు చేస్తూ రైతు భరోసా వచ్చేలా నూతన చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసిఓ గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, సంగం పిఎసిఎస్ ఛైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లానాయక్, సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోన లో మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు - సీఐ భీమా నాయక్



**కనిగిరి ఫిబ్రవరి 22 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్రం కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం భైరవకోన క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుదీర్ఘ దూర ప్రాంతాల నుండి భక్తులు భారీగా భైరవకోన కు వస్తుంటారు. భైరవకోనలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను పామూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ భీమా నాయక్ పరిశీలించారు. వసతులు, వాహనాల పార్కింగ్, తదితర అంశాలపై ఆలయం అధికారులతో సీఐ చర్చించారు. శివరాత్రి ఉత్సవాలకు భైరవకోనలో పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ భీమా నాయక్ తెలిపారు. సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని సీఐ భీమా నాయక్ తెలిపారు.

# రైతు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మంత్రి నాదెండ్ల మనోహర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ లతో ధాన్యం కొనుగోళ్ల పై శనివారం జిల్లా అధికారులు, రైస్ మిలర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ రాబోయే రెండు నెలలు కష్టపడి పనిచేసి రైతాంగానికి మేలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కే వై సి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు నమ్మకం కలిగించే విధంగా 24 గంటల్లోగా చెల్లింపులు పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇందుకు గాను జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పారదర్శకంగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సూచనల మేరకు బ్యాంకు గ్యారెంటీలు అందజేసి, రైస్ మిల్లర్ల భాగస్వామ్య%శీ% తో రైతాంగానికి మేలు చేకూరే విధంగా చర్యలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్ల సహకారం గురించి, వారి సమస్యల గురించి విచారించారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశమై,బ్యాంక్ గ్యారంటీ రికన్సిలేషన్ లాంటి పనులను పూర్తి చేసి ఈ నెలాఖరు లోపు వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రి ఆనం కోరిక మేరకు జిల్లాకు ప్రత్యేకంగా నూతన గోనె సంచులను కేటాయిస్తామని, వాటిని రైతులకు అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా సేకరించిన సన్నబియ్యాన్ని రాబోయే రోజుల్లో పాఠశాలల, సంక్షేమ హాస్టళ్ల మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగిస్తామన్నారు. కావున మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా దీపం పథకాన్ని సమీక్షిస్తూ, జిల్లాలో దీపం సబ్సిడీ మొత్తం మహిళల ఖాతాల్లో జమ కాకపోతే వెంటనే జమ అయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలని జె సి ను ఆదేశించారు. అదేవిధంగా యం డి యు ఆపరేటర్ల విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వెంటనే తనిఖీలు చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు క్రాప్ నూరు శాతం పూర్తి చేయాలనీ జిల్లా వ్యవసాయ శాఖా అధికారికి సూచించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటనల ద్వారానే మెరుగైన ఫలితాలు సాధనకు ఆస్కారం ఉంటుందన్నారు. రైతాంగ ప్రయోజనాలే అందరి లక్ష్యంగా అధికారులందరూ పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మాదిరి కాకుండా ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్ర వ్యవసాయ సీజన్ కు ఉమ్మడి నెల్లూరు జిల్లా సీజన్ కాస్త భిన్నమని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి రైతులకు లాభం చేకూర్చాలనే ఏకైక దృక్పథం అందరిలో ఉండాలన్నారు. మిల్లర్లు వ్యాపార దృక్పథంతో ఉంటారని, వారిని సైతం కలుపుకుని జె సి స్థాయి నుండి కింది స్థాయి అధికారి వరకు అందరూ కష్టపడి పనిచేసి రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ల తనిఖీలు చేపట్టలేదని, మంత్రి మనోహర్ ఆధ్వర్యంలో సంగం మండలం జెండా దిబ్బ గ్రామం లో ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ తనిఖీ పరిశీలించామని, వారికున్న సూక్ష్మ నైపుణ్యం, శాఖ పట్ల అంకితభావం , విభిన్న ఆలోచన విధానం తననెంతో కదిలించాయన్నారు. జిల్లాలో మంత్రి మనోహర్ తనదైన ప్రత్యేక ముద్ర వేశారని కితాబునిచ్చారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల డైరెక్టర్ పట్టాభి రామి రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ రంగయ్య నాయుడు, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ చౌదరి, పౌరసరఫరాల శాఖ డిఎం అర్జున్, డీఎస్ఓ అంకయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సత్య వాణి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన రాజశేఖర్

**పామిడి: ఫిబ్రవరి 22 వార్తా ప్రభ ప్రతినిధి**పామిడికి చెందిన రైజింగ్ రాజశేఖర్ గౌడ్ ఎపీ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం తెలంగాణ ఎమ్మెల్సీ, బీసీ ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్నను హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బీసీల స్థితిగతులపై సామజిక, ఆర్థిక, రాజకీయ పురోభివృద్ధికి చేపట్టాల్సిన ఉద్యమ కార్యచరణ గురించి చర్చించుకున్నట్లు రాజశేఖర్ గౌడ్ తెలిపారు.

## వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన తోపుల వరలక్ష్మికి మల్లాది విష్ణు అభినందనలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన తోపుల వరలక్ష్మి శనివారం వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని ఆంధ్రప్రభ కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మల్లాది విష్ణు తన అభినందనలు తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుబడే ప్రతీ కార్యకర్తకు దశలవారీగా సముచిత స్థానం కల్పిస్తామని మల్లాది విష్ణు చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. అనంతరం తోపుల వరలక్ష్మిని మల్లాది విష్ణుని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

## స్పెక్ట్రమ్ క్లబ్ విద్యార్థులు సామాజిక సేవ







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలోని ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ అనుమతితో కంప్యూటర్ డేటా సైన్సు విభాగాధిపతి డాక్టర్ షేక్అక్బర్ ఆధ్వర్యంలో కంప్యూటర్ డేటా సైన్స్ విభాగంలోని స్టూడెంట్స్ సర్వీస్ స్పెక్ట్రమ్ క్లబ్ వారు శనివారం దత్తత గ్రామమైన తాడేపల్లి మండలంలోని చిర్రావూరు గ్రామంలో గడప గడపకు తిరిగి విద్యార్థులుసమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించడం జరిగింది. విభాగాధిపతి డాక్టర్ షేక్ అక్బర్ తో పాటు సర్వీస్ స్పెక్ట్రమ్ క్లబ్ విద్యార్థులు తమ వంతు సామాజిక భాద్యతతోచిర్రావూరు గ్రామస్తుల యొక్క జీవన ప్రమాణాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న వివిధ సమశ్యలుతదితర అంశాలపై సమగ్ర సర్వేను ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంట వరకు సేకరించడంజరిగింది. ప్రస్తుతం ఊరిలో 1359 కుటుంబాలు, మొత్తం జనాభా 3702 మంది ఉండగా వీరిలో పురుషుల సంఖ్య1884, స్త్రీల సంఖ్య 1818 గా గుర్తించడం జరిగిందని, యన్.యస్.యస్. పి.ఓ బి. శ్రీకాంత్ రెడ్డి , అధ్యాపకులుకె. సురేష్, చిర్రావూరు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. చిర్రావూరు ప్రజల జీవన ప్రమాణాల నాణ్యతను మెరుగుపరిచేందుకుసేకరించిన సర్వేను దృష్టిలో పెట్టుకొని వీరి సమశ్యల పరిష్కారానికి మార్గ దర్శకాలను రూపొందించి అవసరమైనసదుపాయాలను త్వరలోనే అందించేలా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుధీర్ , వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి , డాక్టర్ కె. సురేష్ , డేటా సైన్సు స్పెక్ట్రమ్ క్లబ్ మెంబెర్స్ యొక్క సేవా దృక్పదాన్ని కోనియాడారు.

## రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగింపు.

**నగర సుందరీకరణ ,అభివృద్ధి మొదటి ప్రాధాన్యత**





**మచిలిపట్నం ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం కార్పొరే షన్ పరిధిలో రోడ్డు మార్జిన్ ఆక్రమణలపై కొరడా ఝులిపించిన నగరపాలక సంస్థ అధికారులు. గత రెండు రోజుల నుంచి నగరంలో ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. నగరాభివృద్ధికి, సుందరికరణలో భాగంగా స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో ఉన్న బడ్డీలను తొలగించారు. అలానే డీమర్ట్ రోడ్ లో ఉన్న బడ్డీలను తొలగిస్తున్నారు. నగరపాలక సంస్థ ఉత్తర్వులను లను అతిక్రమించి ఏర్పాటుచేసిన బడ్డీకోట్లను చట్టానికి లోబడి తొలగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు వెల్లడించారు. నగరంలో ఉన్న ఇతర ఆక్రమణలు కూడా వారం రోజుల్లో తొలగిస్తామని తెలిపారు. ఎప్పటినుంచో రోడ్డు మార్జిన్ ఆక్రమించుకొని ట్రాఫిక్ ఇబ్బందికరంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఆనుకొని ఉన్న బద్దీలను కూడా అతి తొందరలో తొలగిస్తామని, అలానే రిజిస్టర్ ఆఫీస్ రోడ్డును ఆనుకొని ఉన్న బడ్డీ కొట్లను , జిల్లా కోర్ట్ రోడ్ లో ఉన్న బండి కొట్లను తొలగిస్తామని ఎటువంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా వాటిని తొలగించే అధికారం నగరపాలక సంస్థకు ఉందని కమిషనర్ బాపిరాజు అన్నారు.

## కీర్తిరాయునిగూడెంలో శానిటేషన్ డ్రైవ్....

**కార్యదర్శి కె. ధనలక్ష్మి పర్యవేక్షణలో ముమ్మరంగా జరుగుతున్న పారిశుధ్య పనులు**



**మైలవరం : ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని కీర్తిరాయునిగూడెం గ్రామంలో ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి కె.ధనలక్ష్మి శనివారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. కమిషనర్ పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి వారి ఆదేశాలు మేరకు పంచాయితీలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త - పొడి చెత్త సేకరణ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ నెల 22 మరియు 23 తేదీలలో గ్రామంలోని ఉదయం 6 గంటల నుంచే ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త -పొడి చెత్త సేకరించడం జరుగుతుందని, తద్వారా సేకరించిన చెత్తను ఎస్ డబ్ల్యూ పిసి(చెత్త నుంచి సంపద సృష్టించు కేంద్రము) నకు తరలించడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. తడి చెత్త వర్మి కంపోస్ట్ తయారు చేయుటకు, పొడి చెత్త సంబందిత వినియోగదారులకు అమ్మి వచ్చిన ఆదాయమును సదరు పంచాయితీకి జమ చేయడం జరుగుతుందన్నా రు. తడి చెత్త, పొడి చెత్త సేకరణపై గ్రామాలలో మహిళ లకు,దుకాణ యజమానులకు గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని కార్యదర్శి వెల్లడించారు.

## సీ ఓ ఈ ప్రవేశ పరీక్షలకు ఆహ్వానం

**ఏపీ టీ డబ్ల్యూ ఆర్ సి ఓ ఈ( జి) ప్రిన్సిపాల్ ఎస్ వాణి**



**విస్సన్నపేట ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల పరిధిలో సి ఓ ఈ ప్రవేశపరీక్షకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సైన్స్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ ఎస్ వాణి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎస్ ఓ ఈ లలో 8వ తరగతి చేరుటకు గౌరవ కార్యదర్శి గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ గురుకులం తాడేపల్లి గుంటూరు జిల్లా అనే చిరునామాకు 20 24- 20 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి మరియు ఏడవ తరగతి గుర్తినులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ అప్లికేషన్లో సమర్పించు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. మార్చి రెండవ తేదీ వరకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. ప్రవేశ పరీక్ష తేదీ మార్చి 9వ తేదీ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని పరీక్షా కేంద్రం చిరునామా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల , మల్లయ్య స్వామి గట్టు వద్ద కొండ పర్వ పోస్ట్, విస్సన్నపేట మండలం ఎన్టీఆర్ జిల్లా అని ఆమె తెలిపారు.

## అభివృద్ధికి సహకరిద్దాం ఆలపాటికి ఓటేద్దాం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- ఇబ్రహీంపట్నంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ప్రచారం




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22(వార్తా ప్రభ ప్రతినిధి):**-పట్టభద్రులారా... అభివృద్ధికి ఓటెయ్యండి... కూటమి అభ్యర్థికి సహకరించండి...అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నంలో ఎన్టీటీపీఎస్ గేటు వద్ద తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజా, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్, ఎన్నికల పరిశీలకురాలు ఉండవల్లి శ్రీదేవి, శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంఛార్జి అమ్మిశెట్టి వాసు, జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల) గారు శనివారం ఉదయం పట్టభద్రులను నేరుగా కలసి ఓట్లను అభ్యర్థించారు. వారికి ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సహకరించాలని కోరారు. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి లోకేష్ గారి కృషితో రాష్ట్రానికి రూ. 6.80 లక్షల కోట్లు పెట్టుబడులు రూపంలో రానున్నాయని, తద్వారా 4.30 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎన్డీఏ కూటమి పాలన ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి 3 వేల ప్రత్యేక బస్సులు

**శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 స్పెషల్ సర్వీసులు**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ ప్రతినిధి)**మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరమైన అసౌకర్యం కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ నెల 26న మహా శివరాత్రి కాగా, 24 నుంచి 28వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపనుంది.ప్రధానంగా శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 24 నుంచి 27 తేది వరకు (నాలుగు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 26 నుంచి 28 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. "శివరాత్రి ఆపరేషన్స్ పై ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లను చేస్తోంది. క్షేత్రస్థాయి అధికారులతో యాజమాన్యం ఇటీవల సమీక్ష నిర్వహించింది. 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత శివరాత్రి కన్నా ఈ సారి 809 బస్సులను అదనంగా సంస్థ నడపనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఈ ప్రత్యేక సర్వీస్‌లను ఉపయోగించుకుని క్షేమంగా శైవాలయాలకు చేరుకొని భక్తులు మొక్కులు చెల్లించుకోవాలి." అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను www.tgsrtcbus.in వెబ్‌సైట్ లో చేసుకోవచ్చని అన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

## పార్టీ కోసం కష్టపడుతున్నరవీందర్ యాదవ్ కు బి.ఆర్.ఎస్.లో సముచిత స్థానం.

**- రవీందర్ యాదవ్ కి కేటీఆర్ హామీ**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):**భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. శనివారం తిరుమల శ్రీవారి ప్రసాదాలను కేటీఆర్,కవితకు అందజేశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు,పరిస్థితులపై రవీందర్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో రవీందర్ యాదవ్ కు సముచిత స్థానం దక్కుతుందన్న హామీని ఇచ్చారని ఆయన వెల్లడించారు.అలాగే తిరుమల శ్రీవారిని బీఆర్ఎస్ విజయం సాధించేలా,మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేలా చూడాలని కోరుకున్నట్లుగా కేటీఆర్,కవితకు రవీందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కేటీఆర్ ఆయనకు సూచించారు. ఉద్యమకారు లకు, యువతకు కేసీఆర్ ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లుగా గుర్తు చేసినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లిలో భారాసను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నట్లుగా ఆయన చెప్పారు. త్వరలోనే నియోజ వర్గంపై పూర్తి దృష్టి సారించనున్నట్లుగా తెలిపారు.దీనిపై గతంలోనూ కేటీఆర్ తో చర్చించిన రవీందర్ యాదవ్..తాజాగా నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు .ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయకేతనం ఎగరేయబోతుందని వెల్లడించారు.ఎంత మంది నేతలు పార్టీలు మారినా ప్రజలు భారాస వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ పాలనపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు.మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని,కేటీఆర్,కవిత నాయకత్వంలో హైదరాబాద్ ను విశ్వనగరాల సరసన,తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతారని రవీందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## తొర్రూరు ప్రాంత సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**తొర్రూరు ఆర్డీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం**



**తొర్రూరు. ఫిబ్రవరి 22(వార్తా ప్రభ)** స్థానిక ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉదృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలన్నారు.తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు...

## వ్యాపారస్తులు తమ ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోండి

**డిప్యూటీ కమిషనర్ పి మోహన్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):**చందానగర్ సర్కిల్ 21 జీహెచ్ఎంసీ పరిధిలో వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ -21 డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.శనివారం డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి అధ్యక్షతన ట్రేడ్ లైసెన్స్ విభాగం తొ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... వ్యాపారులందరూ వెంటనే ప్రొవిజనల్ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ పొందడం కోసం ఆన్‌లైన్ చెల్లింపు చేయడం ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే అవకాశాన్ని పొందాలని మరియు జిహెచ్ఎంసి వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు.జిహెచ్ఎంసి.ఇన్/ మీ-సేవా కేంద్రాలు ద్వారా పునరుద్ధరించుకోవాలని,ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ పొందని వ్యాపారులు తాజాగా ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,అలా చేయడంలో విఫలమైతే షెడ్యూల్ ప్రకారం జరిమానాలు విధించబడతాయి. మరింత సమాచారం కోసం జిహెచ్ఎంసి వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు.జిహెచ్ఎంసి.ఇన్ నుండి పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ డిసెంబర్ 31, 2024తో ముగిసిందని గుర్తు చేశారు.ఈ క్రమంలో కొత్తగా జనవరి 31, 2025లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోలేని వారు అదనపు రుసుము చెల్లించి రెన్యూవల్ చేసుకోవాల్సిందని సూచించారు. చెల్లింపు తర్వాత ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని అన్నారు. ఇది జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు చెల్లుబాటు అవుతుందని తెలిపారు.రహదారి కొలతల ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నిర్ణయించబడతాయి: 20 అడుగుల సింగిల్ లేన్‌లకు చదరపు అడుగులకు 3రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, డబుల్ లేన్‌లకు చదరపు అడుగులకు 4రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్,30 అడుగుల రోడ్లకు చదరపు అడుగులకు 4 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్ మరియు 30 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్లకు చదరపు అడుగులకు 6 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, అదనంగాపచ్చదనం ఛార్జీలు తప్పనిసరి అని తెలిపారు.చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని హోటళ్లపై తనిఖీలు నిర్వహించి ఆహార కల్తీని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని,హోటల్లు మరియు తినుబండారాలను క్రమం తప్పకుండ తనిఖీలు నిర్వహించాలని మరియు అన్ని వ్యాపార సముదయాల ట్రేడ్ లైసెన్స్ లను తనిఖీ చేయాలనీ డిప్యూటీ కమీషనర్ లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్.కె. ఎస్. రవి,కృష్ణ అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్,నరేందర్ సీనియర్ అసిస్టెంట్ మరియు ఎస్ ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఆటలతో శారీరక మానసిక ఎదుగుదల -డాక్టర్ నాగరాజు

**ఆక్స్ఫర్డ్ స్కూల్లో పిల్లలకు ఆటల పోటీలు**




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 22 (వార్తా ప్రభ ప్రతినిధి):-**ఇబ్రహీంపట్నంలో గల గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో పిల్లలకు శనివారం నాడు ఆటల పోటీలు నిర్వహించారు. కిడ్స్ స్పోర్ట్స్ మీట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ డాక్టర్ నాగరాజు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడతాయని, ఆటలాడే పిల్లలు ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ యలమంద మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఫోన్ ల కి అలవాటు పడిన పిల్లలకు ఆటల విలువ తెలియాలని ఉద్దేశం స్కూల్ లో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలంటే అంతా అలుసా....?

**ఉద్దేశపూర్వకంగానే బూడిద నీరు కూలింగ్ కెనాల్లోకి మళ్లింపు.......**

**అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం**

**ఎన్టీటీపీఎస్ నిర్వాకంపై మండిపడ్డ ప్రజా పోరాట సమితి నాయకులు**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్టీటీ పీఎస్ బూడిద నీటిని కూలింగ్ కెనాల్ లోకి వదలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట సమితి నాయకులు. ఇబ్రహీంపట్నంలోని సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని శనివారం పరిశీలించారు.గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా నిలిచి పోయి ప్రజలు ఇబ్బందులు పడటంతో సమస్య ను పరిష్కరించడంలో వీటిపిఎస్ అధికారు లు విఫలమయ్యారని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్ అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. గత కొన్ని రోజుల నుంచి ఉద్దేశపూర్వకంగా బూడిద నీటిని కూలింగ్ కెనాల్ లోకి వదిలేశారని ఆరోపించారు. కూలింగ్ కెనాల్ నుంచి సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకానికి వస్తున్న బూడిద నీరు ఇక్కడ మేట వేసిందన్నారు. దీనివల్ల ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం మండలాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు అల్లాడుతున్నారని చెప్పారు. బూడిద నీరు కూలింగ్ కెనాల్ లో కలువకుండా వెంటనే నిలిపివేయాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు లెక్కలేని తనంగా రాత్రివేళ మళ్లీ బూడిద నీరు కూలింగ్ కెనాల్ లోకి వదిలేశారని తెలిపారు. ఎన్టీటీపీఎస్ వాయు కాలుష్యంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతుంటే, తాగునీటిని కూడా కలుషితం ప్రాణాలతో ఆడుకుంటున్నారని ఆరోపిం చారు. వెంటనే సమస్యను పరిష్కరించి ప్రజలకు తాగునీరు సరఫరా చేయాల్సిన ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎన్టీటీపీఎస్ అధికారులు సమన్వయ లోపంతో ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మూడు మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), బొల్లిశెట్టి శ్రీకాంత్, చెరుకుమల్లి సురేష్, గుంజ శ్రీనివాస్, నల్లమోతు ప్రసన్న బోస్, శరభయ్య మాధురి, జయలక్ష్మి,పయ్యావుల రాము ఇతర సభ్యులు స్థానిక ప్రజల పాల్గొన్నారు.



## కొండపల్లిలో నయా సైబర్ మోసం

**ట్రేడ్ లైసెన్స్ కట్టాలంటూ వ్యాపారులకు ఫోన్ లు**

**కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు జాగ్రత్తగా వహించాలని కమిషనర్ సూచన**




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లిలో నయా సైబర్ మోసానికి తెర లేపారు సైబర్ కేటుగాళ్లు. మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులకు ఫోన్ చేసి ట్రేడ్ లైసెన్స్ కట్టాలని లేకపోతే వేళల్లో పెనాల్టికెట్ కట్టవలసి వస్తుందని భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో కొంతమంది వారికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపి తర్వాత మోసపోయినట్లు గ్రహించారు. కొందరు మున్సిపల్ ఆఫీస్ కి చేరుకొని అధికారులకు జరిగిన విషయం తెలిపారు. బాధితులు మున్సిపల్ కమిషనర్ సంప్రదించగా ఇలాంటి సైబర్ నెరగాళ్ళతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది కాని, నేరుగా ఆఫీసుకు వచ్చి గాని ఇంటి పన్నులు, లైసెన్స్ ఫీజులు కట్టాలని, ఎవరు ఫోన్ చేసిన స్పందించవద్దని కోరారు.

## నూతన సిఐ రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు వెల్లువ.




**కూకట్ పల్లి,ఫిబ్రవరి 22(వార్తాప్రభ):**కెపి హెచ్ బి కాలనీ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజశేఖర్ రెడ్డి నీ శనివారం భారతీయ జనతా పార్టీ నేతలు వీరు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నేరాల నియంత్రణకు సహకరించాలని సిఐ కి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరు యాదవ్,రాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవిస్తున్నాడని తండ్రిని హత్య చేసిన కుమారుడు



**కాప్రా, కుషాయిగూడ, ఫిబ్రవరి,22:(వార్తా ప్రభ)** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈసీఐఎల్ చౌరస్తాలో తండ్రి నిత్యం మద్యం సేవించి ఇంట్లో గొడవలు చేస్తూ కుటుంబాన్ని విసిగిస్తున్నాడని తండ్రిని కన్నకొడుకే హత్య చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాలాపేట్ ఇందిరానగర్ లో నివాసం ఉండే మొగిలి ప్రతిరోజు మద్యం తాగి ఇంట్లో వారిని ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతని కుమారుడు సాయికుమార్ ఈసీఐఎల్ బస్ స్టాప్ ఎదురుగా నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే కత్తితో విచక్షణ రహితంగా పలుమార్లు పొడిచాడు. కుషాయిగూడ పోలీసులు కత్తిపూట్లకు గురి అయిన మొగిలయ్యను శ్రీకర హాస్పటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు సాయికుమార్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు

## నిమ్మల ధాత్రి నాథ్ గౌడ్ కు ప్రజల అభినందన.

**చెత్తా,చెదారంతో పేరుకుపోయిన "బావి"ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన యువనేత.**






**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ):**80 వ దశకం లో ఎక్కడ చూసినా తాగునీటి అవసరాలు కేవలం బావుల ద్వారానే జరిగేవి.నగరంలో కూడా నిజాం కాలంనాటి ఎన్నో బావులు అందుబాటులో ఉండేవి.వాటి ద్వారానే ప్రజల తాగునీటి అవసరాలు తీరేవి.కాంక్రీట్ జంగిల్ గా మారిన నేటి తరుణంలో అలాంటి బావులు పూర్తిగా కనుమరుగు అయ్యాయి. ఎక్కడో ఒక చోట ఉన్నా అవి కూడా పూర్తిగా నిరాదరణకు గురవుతున్నాయి.అలాంటి వారసత్వ జలసంపదను కాపాడేందుకు ఓ యువనాయకుడు ముందుకు వచ్చాడు అతనే నిమ్మల ధాత్రినాథ్ గౌడ్.హఫీజ్ పేట్ డివిజన్ లోని జనప్రియ నగర్ లో మామిడిబావిగా చాలా ప్రసిద్ధి గాంచిన బావి ఒకటున్నది.ఈ బావిని హఫీజ్ పేట్ గ్రామ స్థానికులకు పూర్వీకులు నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి.ఈ భావి కేవలం హఫీజ్ పేట్ కే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజల త్రాగునీరు,ఇతర గృహవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది.అయితే కాలక్రమేణా చుట్టుపక్కల అపార్ట్మెంట్లు నిర్మించి జనాభా పెరిగిపోవడం, బోర్లు వేయించడంతో దాదాపు 20 సంవత్సరాలనుండి ఈ బావి నిరుపయోగంగా మారింది.అప్పటినుంచి నేటికి ఆ బావిలో చెత్త చెదారం వేయడంతో నీరంతా మురుగు నీరుగా మారి, పిచ్చి మొక్కలు పెరిగి చాలా అధ్వాన్నంగా తయారయ్యింది..అయితే ఈ మధ్య కొంతమంది స్థానికులు దీనిని శుద్ధి చేస్తే ప్రజల అవసరాలకు పనికివస్తుందని గుర్తించి స్థానిక హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ ను కలిసి వివరించారు.వీలైనంత త్వరగా ఈ బావిలోని చెత్తను తొలగించి, నీటిని శుభ్రం చేపించే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు.. దానికి దాత్రీనాథ్ వెంటనే స్పందించి తన స్వంత నిధులు వెచ్చించి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తెచ్చారు.దీంతో స్థానికులు యువ నాయకులు ధాత్రినాథ్ గౌడ్ ను అభినందిస్తున్నారు.

# జి.కొండూరు లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

● కవులూరు, కట్టుబడిపాలెం, పినపాక గ్రామాలలోనూ ముమ్మరంగా పారిశుధ్య పనులు ● పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు













**జి.కొండూరుఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ మండల అరుణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు పర్యవేక్షణలో శనివారం ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ చేపట్టారు.మండలంలోని కవులూరు, కట్టుబడిపాలెం, పినపాక గ్రామాలలోనూ ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి.కవులూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు పర్యవేక్షణ లో అలాగే కట్టుబడిపాలెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ దొంతాల సత్యవతి ఆధ్వర్యంలో కార్యదర్శి రామచంద్ర రావు పర్యవేక్షణలో, పినపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ వేములకొండ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పజ్జూరు వీరబాబు పర్యవేక్షణ లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామాలలో ప్రతి ఇంటి కి వెళ్లి తడి పొడి చెత్త సేకరించడం, రోడ్ల పక్కన ఉన్న చెత్తను తొలగించడం వంటి పనులు చేపట్టారు.ముఖ్యంగా పారిశుధ్యం పట్ల ఆయా గ్రామ ప్రజలకు పంచాయతీ పాలకులు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.రోడ్లపై, వీధులలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని అలా చెత్త వేయడం వల్ల కలిగే అనర్ధాలు గురించి ప్రజలకు వివరిస్తున్నారు.ప్రతి ఇంటిలో తడి పొడి చెత్తను విడివిడిగా వేరుచేసి ఉంచితే పారిశుధ్య కార్మికుల వచ్చి తీసుకువెళతారని గ్రామ ప్రజలకు కార్యదర్శులు సూచిస్తున్నారు.వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరని ప్రజలకు తెలియజేశారు.ఈ నెల 22 మరియు 23 తేదీలలో ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరించడం, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని కార్యదర్శులు తెలిపారు. ఈ శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ ఆదేశాలు:శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా ఈ నెల 22 మరియు 23 తేదీలలో గ్రామాలలో చేపట్టాల్సిన శానిటేషన్ పనులపై కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ రెండు రోజులు అందరు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, డి పి ఆర్ సి లోని డిసి లు, ఆర్ పి లు,ఎఫ్ టి సి లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, EO (PR&RD) లందరు క్షేత్రస్థాయిలో గ్రామాలలో జరిగే పారిశుధ్య పనులు పర్యవేక్షించడం, ఉదయం 6 గంటలకే అధికారులందరూ గ్రామ పంచాయతీలలో విధులకు హాజరు అయ్యేలా చూడటం,రెండు రోజులు నూరు శాతం ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిగేల అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం కనీసం ఒక్క సారైనా ప్రతి గృహం నుంచి చెత్త సేకరణ ఖచ్చితంగా జరిగి తీరాలి ఇంటింటి నుంచి చెత్త సేకరించుటకు బండ్లు సరిపోక పోతే బండ్లను అద్దెకు తీసుకొని సేకరించాలి. చెత్తను సేకరించుటకు సరిపడా సిబ్బంది లేనియెడల సిబ్బందిని సమకుర్చ వలసిన భాద్యత పంచాయతీ కార్యదర్శి పై ఉన్నది గ్రామాలలో ఉన్న అన్ని చెత్త కుప్పలు మరియు రోడ్ మార్జిన్/రోడ్ ప్రక్కలలో ఉన్న పశువుల పేడ దిబ్బలు తొలగించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలి సేకరించిన చెత్త సేకరణ వివరాలను PR ONE APP నందు నమోదు చేయాలి.ఎంత మంది హరిత రాయబారులు పని చేశారు, ఎన్ని గృహాల నుంచి చెత్త సేకరణ చేశారు అనే వివరాలు పంచాయతీ కార్యదర్శి తన login నందు నమోదు చెయ్యడంతో పాటు, గృహాల నుంచి చెత్త సేకరణ చేస్తున్న రెండు ఫోటోలను ఫీల్డ్ లో అప్లోడ్ చేయాలి ఈ ఫోటోలలో జిల్లా/డివిజన్/మండల స్థాయి అధికారులు ఏ పంచాయతీలో పాల్గొన్నారో ఆ ఫోటో లలో ఉండేలా చర్యలు తీసుకోండి నిజానికి ఎంత చిన్న గ్రామ మైనా ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలి వీధుల వెంబడి చెత్త తీయడం వంటి చర్యలు ఉదయమే 6 గంటలకు ప్రారంభించినా, కనీసం 10 గంటల లోపు పూర్తి కాదు. కనుక ఉదయం 10 గంటల లోగా అట్టి garbage కలెక్షన్ వివరాలు online లో నమోదు చేయవద్దు చెత్త నుంచి సంపద తయారీ అవుతున్నట్లు అక్కడ సంపద తయారు చేసున్నాం అనే మెసేజ్ గ్రామాలలోని ప్రతి వ్యక్తికీ తెలిసేలా ఈ డ్రైవ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కవులూరు
## జి.కొండూరు మండలం
### టెండరు ప్రకటన

తేది. 23.02.2025.

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ పంచాయితీ చెందిన 2025-26 సంవత్సరము కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజు వారి వేతనమునకు పనిచేయుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలు టెండర్లు ది.03-03-2025 మధ్యాహ్నం గం.3.00ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ఆసక్తి గలవారు నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. ఆఫీసు పనిచేయు వేళ యందు ఒక రోజు మాత్రం టెండరు షెడ్యూలు రూ.100/- చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తీసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | సంఖ్య | కాల పరిమితి | ఒక్కొంటికి ధరావత్తు రూ. |
|---|---|---|---|---|
| 1) | పారిశుధ్య కార్మికులు | 5 | ది.01-04-2025 నుండి ది.31-03-2026 | 500 |
| 2) | మంచినీటి సరఫరా పనులు | 2 | ---- | 500 |
| 3) | వీధి దీపాలు రిపేర్లు | 1 | ---- | 500 |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
2. పంచాయితీ నిధులు లభ్యత బట్టి వేతనం చెల్లించబడును.
3. వీది దీపములు రిపేర్లు పనులు యందు అనుభవము కలిగిఉండవలెను
4. ఎటువంటి పరిస్థితిలో అయిన టెండర్లు వాయిదా వేసే అధికారము కార్యదర్శికి కలదు.

**సం/- కొండా మరియమ్మ**
**సర్పంచ్, కవులూరు**

**సం/- ఐ.రామచంద్రరావు**
**పంచాయతీ కార్యదర్శి, కవులూరు**

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కట్టుబడిపాలెం
## జి.కొండూరు మండలం
### టెండరు ప్రకటన

తేది. 23.02.2025.

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం గ్రామ పంచాయితీ చెందిన 2025-26 సంవత్సరము కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజు వారి వేతనమునకు పనిచేయుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలు టెండర్లు ది.04-03-2025 మధ్యాహ్నం గం.3.00ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ఆసక్తి గలవారు నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. ఆఫీసు పనిచేయు వేళ యందు ఒక రోజు మాత్రం టెండరు షెడ్యూలు రూ.100/- చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తీసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | సంఖ్య | కాల పరిమితి | ఒక్కొంటికి ధరావత్తు రూ. |
|---|---|---|---|---|
| 1) | పారిశుధ్య కార్మికులు | 9 | ది.01-04-2025 నుండి ది.31-03-2026 | 500 |
| 2) | మంచినీటి సరఫరా పనులు | 2 | ---- | 500 |
| 3) | వీధి దీపాలు రిపేర్లు | 1 | ---- | 500 |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
2. పంచాయితీ నిధులు లభ్యత బట్టి వేతనం చెల్లించబడును.
3. వీది దీపములు రిపేర్లు పనులు యందు అనుభవము కలిగిఉండవలెను
4. ఎటువంటి పరిస్థితిలో అయిన టెండర్లు వాయిదా వేసే అధికారము కార్యదర్శికి కలదు.

**సం/- దొంతాల సత్యవతి**
**సర్పంచ్, కట్టుబడిపాలెం**

**సం/- ఐ.రామచంద్రరావు**
**పంచాయతీ కార్యదర్శి, కట్టుబడిపాలెం**

# విద్యార్థులు భవిష్యత్ లో ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి -ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● ఎల్.బి.ఆర్.సి.ఇ.లో ఘనంగా 27వ వార్షికోత్సవ వేడుకలు









**మైలవరం,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్ లో ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు విచ్చేశారు.లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల పూర్వ విద్యార్థి (1998-2002 బ్యాచ్ ) డా.సిహెచ్ .సుబ్రమణ్యమ్, జాయింట్ డైరెక్టర్ , యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా , న్యూ ఢిల్లీ గౌరవ అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని, విధ్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలని టెక్నాలజీలో వచ్చే మార్పులకు అనుగుణంగా తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.మైలవరం పరిసర గ్రామల నుంచి వేల మంది విద్యార్థులు చదువుకోవటా నికి అవకాశం కల్పించిన లకిరెడ్డి బాలిరెడ్డి కృషిని ప్రశంసిస్తూ త్వరలో కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి ఎదగాటనికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

**భాష ఏదైనా సరైన రీతిలో ప్రదర్శించగలిగితే లక్ష్యాన్ని చేరుకోగలం:** డా.సిహెచ్.సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ మనం నేర్చుకునే చదువు ఏ భాష అయిన దానిని సరైన రీతి లో ప్రదర్శించగలిగినపుడే తమ లక్ష్యాన్ని చేరుకోగలరని, తాను చదువుకున్న కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ స్థాయి కి ఎదగాలని , కళాశాల NIRF ర్యాంకింగ్ లో టాప్ 100 కళాశాలలో ఒకటిగా చూడాలని ఆకాంక్షించారు.

**ఎంచుకొన్న రంగాలలో నిష్ణాతులుగా ఎదగాలి :** లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ట్రస్టీ డా.లకిరెడ్డి హనిమి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికలు కళాశాల లోనే ఏర్పాటు చేసుకుని , ఎంచుకొన్న రంగాలలో నిష్ణాతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను చేరుకొవాలన్నారు.తోటి వారికి సహాయం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని, లకిరెడ్డి ఫ్యామిలి ఎటువంటి లాభాపేక్షలు ఆశించకుండా ఈ కళాశాలను స్థాపించటం జరిగిందని వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని హనిమి రెడ్డి ప్రశంసించారు.

**తల్లితండ్రుల శ్రమను వృధా కానివ్వకండి :** కళాశాల కో-ఫౌండర్ మరియు హనొరరీ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాష రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రుల శ్రమను గ్రహించి, అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.ప్రతి ఒక్క విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండి , మంచి క్రమ శిక్షణతో ఉంటే తద్వారా జీవితంలో రానిస్తారని తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల పూర్వ విద్యార్థి (1998-2002 బ్యాచ్ ) డా.సిహెచ్ .సుబ్రమణ్యమ్ జాయింట్ డైరెక్టర్ ,యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జాబ్ చేయడం తమ కళాశాలకు గర్వకారణమని అన్నారు.

**విద్యార్థులు తరగతి గదులకే అంకితం కాకూడదు:** కళాశాల ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకే అంకితం కాకుండా కళాశాలలోనే వివిధ పోటీలలో పాల్గొని సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ రకాల సర్టిఫికేషన్ కోర్సులను నేర్చుకోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని అలాగే పోటీ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన స్కిల్స్ ను తయారు చేసుకోవాలని సూచించారు.క్యాంపస్ లోనే ఉద్యోగ ప్రయత్నాలలో సఫలం కావాలని కోరారు. కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పర్చుతామని పేర్కొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** కళాశాల 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అలాగే వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు, మెరిట్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లకిరెడ్డి సిద్దార్ధ రెడ్డి , గోగులమూడి సత్యనారాయణ రెడ్డి,ఫార్మర్ గవర్నర్ , లయన్స్ క్లబ్ ఎస్.వి.నివృత రావు, ఏ.పి బార్ కౌన్సిల్ మెంబెర్ బి.వి.కృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి బి. సి.నేత "బేరి" ఘన సన్మానం..



**హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బి.సీ.భేరి రామచంద్ర యాదవ్ సత్కరించారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు కూడా బీసీలే, బీసీల ఉద్యమంలో అన్ని విధాల నేను సహకరిస్తానని న్యాయపోరాటంలో బీసీలకు సహాయం చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ కి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి సేవలను గుర్తించుకొని భవిష్యత్తులో కూడా మీ సేవలు అవసరమని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయ పోరాటం చెయక తప్పదని, రాజకీయంగా, సామాజికంగా, అన్యాయానికి గురి అయి అన్ని విధాల పేదరికంలో మగ్గుతున్న బీసీ కులాలకు రాజ్యాంగపరంగా న్యాయం చేయాలని జ్ఞానేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి కి తెలియజేయాలని తేలపడం జరిగింది.ముదిరాజ్ సంఘాలు కూడా బీసీలను కలుపుకొని అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ముఖ్యమంత్రికి ఒప్పించి ప్రభుత్వం ద్వారా బడ్జెట్లోనూ విద్య వైద్యం ఉపాధి ఉద్యోగాల్లోనూ సహాయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరడం జరిగింది. జ్ఞానేశ్వర్ కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చి బీసీ కులాల అందరికీ ఏ విధంగా అన్యాయం జరుగుతుందో వివరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ తో పాటు బి.సి.నాయకులు సన్మానంలో జంగయ్య యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం పద్మశాలి సంఘం మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మైలవరం లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

● ఈవో రఫీ పర్యవేక్షణలో పట్టణంలో ముమ్మరంగా జరుగుతున్న పారిశుధ్య పనులు




**మైలవరం,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో గ్రామ పంచాయితీ ఈవో రఫీ శనివారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. కమిషనర్ పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి వారి ఆదేశాలు మేరకు పంచాయితీలలో ప్రతి ఇంటి నుంచి (Door-to-Door) తడి చెత్త - పొడి చెత్త సేకరణ నిర్వహిస్తున్నారు.ఈ నెల 22 మరియు 23 తేదీలలో పట్టణంలోని మొత్తం కుటుంబాల నుంచి తడి చెత్త -పొడి చెత్త సేకరణ ఉదయం 6 గంటల నుంచి సేకరించడం జరుగుతుందని,తద్వారా సేకరించిన చెత్తను ఎస్ డబ్ల్యూ పిసి(చెత్త నుంచి సంపద సృష్టించు కేంద్రము) నకు తరలించడం జరుగుతుందని రఫీ తెలిపారు.తడి చెత్త వర్మి కంపోస్ట్ తయారు చేయుటకు, పొడి చెత్త సంబంధిత వినియోగదారులకు అమ్మి వచ్చిన ఆదాయమును సదరు పంచాయితీకి జమ చేయడం జరుగుతుందన్నారు.తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై గ్రామాలలో మహిళలకు,దుకాణ యజమా నులకు గ్రామస్తులకు విస్తృతముగా అవగాహన కల్పిస్తున్నామని ఈవో వెల్లడించారు.

# వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టటమేనా మీ పని....?

● కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు మొదలు పెడతారో చెప్పారా...?



● గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.

**గన్నవరం,ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పాటు వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపటమే అభివృద్ధి అనుకున్నారా..? అని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అంటూ కానీ వైసిపి ఒక్కరు కూడా భయపడలేదు అన్నారు. దానికి రుజువే గన్నవరం మాజీ యమ్ యల్ ఏ వల్లభనేని వంశీ మోహన్ ని విజయవాడ జైలులో చూడటానికి మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి వస్తే ప్రజలు జైలు వద్దకు వేలాదిగా తరలి వచ్చారన్నారు.మరుసటి రోజు మిర్చి రేటు సమస్య పై జగన్ గుంటూరు మార్కెట్ యార్డు కు వెళితే అక్కడ ప్రజలు వేలాదిగా రావటం చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేక ఎన్నికల కోడ్ పేరుతో అక్కడకు రాని మాజీ మంత్రి పేర్ని నాని పైనా ఇంకా చాలా మంది పైన కేసులు పెడుతున్నామని పోలీసులు ద్వారా భయపెట్టించటం చూస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసే పరిస్థితి కనపడటం లేదని అర్ధం అవుతుందని ఎలిజబెత్ రాణి అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ గుంటూరులోని నల్లపాడు పోలీసుస్టేషన్లో కేసు నమోదు చేసారు ఆయనతో పాటు ఆ పార్టీ నేతలు, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడులను ఈ కేసులో నిందితులుగా చేర్చారు అని... ఇంకా చేర్చుతామని అంటూ షోషల్ మీడియా ద్వారా వార్తలు వస్తున్నాయన్నారు.

**కూటమి ప్రభుత్వంనికి మాత్రం ఎన్నికల కోడ్ వర్తించదా..?..** రాష్ట్రప్రభుత్వం యూనివార్సిటీ వైస్ చైర్మన్ లను ప్రకటించటం గాని,విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం పెట్టటం,, కాలేజి పిల్లాలకు టికెట్లు అంటాగట్టటం దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి,హోంమంత్రి, చాలామంది మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు,ఆధికారులు పాల్గొన్నారనీ, వీరికి ఎన్నికల కోడ్ పని చేయదా...?,వర్తించదా..? దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పా వలసి ఉందన్నారు.ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినహామీ అమలు చేయమని డిమాండ్ చేస్తున్నా ఆన్నారు అలా చేయని పక్షంలో ప్రజా తిరుగు భాటు తొందరలోనే వస్తుందని ఆమే అన్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కి బి. సి .నేత బొట్లా ఘన నివాళి



**తాడేపల్లి, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ 67వ వర్ధంతి సందర్భంగా కేంద్ర పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో వైయస్సార్ సిపి బీసీ విభాగం జోన్ 5 ఇన్చార్జి బొట్లా రామారావు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలి విద్యాశాఖ మంత్రిగా అబ్దుల్ కలాం చేసిన సంస్కరణలు గురించి కొనియాడుతూ.... అంతటి మహోన్నత వ్యక్తి ఆలోచనా విధానమును మన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ ఇంగ్లీష్ విద్య ను ప్రవేశ పెట్టిన గొప్ప దార్శనికుడని అన్నారు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు మాట్లాడుచూ "నాడు-నేడు" ద్వారా పాఠశాలల లో అదునాతన సౌకర్యల కల్పన ద్వారా పేదలకు మెరుగైన విద్య అందించి వై ఎస్ జగన్ గారు విద్యా రంగంలో మార్పు చేసి చూపించారని అన్నారు.

# విశిష్ట సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి



**కోడూరు, ఫిబ్రవరి 22 (వార్తాప్రభ) :** రైతులు విశిష్ట సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి యం శ్రీధర్ తెలిపారు. శనివారం కోడూరు మండలంలో రైతులకు అవగాహన కలిగేలా మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు, సబ్సిడీలు, పంట నష్టం, రాయితీ వస్తువులు ఇలాంటి వాటి అన్నిటికి ఈ యొక్క రైతు విశిష్ట సంఖ్య నమోదు ఉపయోగపడుతుందన్నారు. కావున సొంత పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు ఆధార్ కార్డు జిరాక్స్ ,ఆధార్ కు లింకు అయిన ఫోన్,పొలం పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకు వెళ్లి రైతు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188